- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకటే
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# మాయమాటలకు మోసపోవద్దు

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ





మోతీఘణపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


బాలానగర్, నవంబర్ 17 : పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లు ఖాయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని మోతీఘణపూర్, గుండేడ్, నేరాళ్లపల్లి, ఉటుకుంటతండా, వాయిల్‌కుంటతండా, జీడిగుట్టతండా, జాలుగడ్డతండాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలతో మభ్యపెట్టడానికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కాంగ్రెసోళ్లు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేయాలని చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ సంపూర్ణ మద్దతు ఇస్తామని పలు గ్రామాల, తండాల ప్రజలు తెలిపారు. ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. అనంతరం వివిధ గ్రామాలు, తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

- అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



బీడీ కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

మరికల్, నవంబర్ 17 : అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో దత్తనగర్, మాద్వార్‌రోడ్డు, గజ్జలమ్మగడ్డ, దళితవాడ, శివాజీనగర్, పటేల్ రోడ్డు, గాంధీ రోడ్డు, మెయిన్ రోడ్డు, అశోక్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలు, రైతులకు కన్నీరు తప్పదన్నారు. రైతుల సంక్షేమాన్ని కోరే బీఆర్ఎస్‌కు రైతులు అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. మంగళహారతులు ఇచ్చి మళ్లీ మీరే గెలవాలని ఆశీర్వదించారు. మరికల్ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేకు అండగా ఉంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు మహిళలు రాఖీ కట్టారు. అలాగే బీఆర్ఎస్ గెలవాలని చిన్నారి ఆయాన్ ఎమ్మెల్యేకు కారు గుర్తు బొమ్మను అందించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళారెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత, సర్పంచ్ గోవర్ధన్, మండల కోఆప్షన్ సభ్యుడు మతీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు హన్మిరెడ్డి, రాజేశ్, రామస్వామి, బసంత్, కొండారెడ్డి, సుధాకర్‌గౌడ్, రామన్‌గౌడ్, రాజారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, కృష్ణయ్య, నర్సింహులు, శ్రీనివాసులు, లక్ష్మయ్య, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగమైతే గోసపడుతాం

- పదేండ్ల ప్రగతిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కొత్తమొల్గరలో ప్రచారంలో ఎమ్మెల్యే ఆలపై పూలవర్షం కురిపిస్తున్న జనం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, నవంబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని తుల్జాభవానీ తండా, కప్పెట, పాతమొల్గర, కొత్తమొల్గర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతమొల్గర, కప్పెట గ్రామాల్లో ఉమ్మడి రాష్ట్రంలో కనీసం తాగడానికి నీళ్లు ఉండేవి కావన్నారు. ప్రజలు తాగునీటి కోసం రాత్రింబవళ్లు కాపలా కాయడమే కాకుండా బోరుబావుల వద్దకు కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. నేడు మిషన్ భగీరథ ద్వారా నట్టింటికి స్వచ్ఛమైన తాగునీరు తెచ్చామన్నారు. బిజ్నాపల్లి మండలంలోని లట్టుపల్లి నుంచి కల్వకుర్తి లిఫ్టు ద్వారా రూ.110కోట్లతో కాల్వను తీస్తే ప్రస్తుతం మద్దిగట్ల, వెల్కిచర్ల, పాతమొల్గర, కప్పెట గ్రామాలకు తాగునీటితో పాటు సాగునీరు కూడా పుష్కలంగా వస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. 55ఏండ్ల కష్టాలను దూరం చేశాక నేడు సిగ్గులేకుండా ఓట్లు అభ్యర్థిస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి కావాలంటే మరోసారి సీఎం కేసీఆర్ సర్కారు రావాలని, కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, వైస్ ఎంపీపీ నరేశ్‌గౌడ్, సర్పంచులు వెంకటమ్మ, వేణుగోపాల్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మనెమోని సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, వెంకట్రాములు, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ చేసింది శూన్యం

- నమ్మితే నట్టేట ముంచడం ఖాయం
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



కారుగుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ టౌన్, నవంబర్ 17 : 55 ఏండ్లపాటు పరిపాలన చేసిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, ఉమ్మడి పాలనలో తీరని అన్యాయం చేసిందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ మండలంలోని పారేవుల, ముస్లాయిపల్లి, దాదన్‌పల్లి, అనుగొండ, అంకెన్‌పల్లి, గడ్డంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకుని బతుకుతున్న రైతులకు కరెంట్ కష్టాలతో కాటువేసి పాలమూరును కరువు జిల్లాగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ 24గంటల కరెంటు, సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారన్నారు. అంతా బాగయ్యాక నేడు ఓట్ల కోసం వచ్చి మళ్లీ తెలంగాణను ఆగం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేదంటే గోస తప్పదన్నారు. గ్యారెంటీ లేని ఆరు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని కోరారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో ముంపునకు గురైన 14 గ్రామాలకు త్వరలోనే నూతన ఆర్అర్ సెంటర్లు ఏర్పాటయ్యేలా చర్యలు చేపడుతానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచులు దత్తప్ప, లక్ష్మణ్, వెంకటప్ప, నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ ఆశిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంయుక్తారెడ్డి, రాజుల ఆశిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జయానంద్, రవీందర్‌రెడ్డి, కృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పారేవులలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి